
మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు


మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిని కలిసి విజయ చిహ్నాన్ని చూపిస్తున్న పటేల్ సునీతారెడ్డి, చామల శైలజారెడ్డి


చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను గజమాలతో సత్కరించిన బీఆర్ఎస్ శ్రేణులు


పటాకులు కాల్చుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# రంగారెడ్డిలో కారు జోరు..


మొయినాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



- ఐదు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులకు పట్టం కట్టిన ప్రజానీకం
- మూడు చోట్ల కాంగ్రెస్ గెలుపు
- వరుసగా ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచిన సబితాఇంద్రారెడ్డి
- గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా హ్యాట్రిక్ వీరులే!

రంగారెడ్డి, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ జోరు కొనసాగింది. 8 అసెంబ్లీ స్థానాలకుగాను 5 చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజానీకం పట్టం కట్టింది. మిగిలిన మూడు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రతి ఎన్నికల్లోనూ గెలుస్తూ వస్తూ ఐదోసారి విజయాన్ని కైవసం చేసుకున్నారు. గెలిచిన మిగతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సైతం మూడు, నాలుగుసార్లు ఎమ్మెల్యే పదవి వరించింది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ అభ్యర్థులు గెలవడంతో బీఆర్ఎస్ పార్టీ జిల్లాలో పట్టును నిలుపుకున్నది.

**అంతా గెలుపు వీరులే..**

మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఇది ఐదోసారి. 2000లో జరిగిన ఉప ఎన్నికలో, 2004లో జరిగిన ఎన్నికల్లో ఆమె చేవెళ్ల నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత మహేశ్వరం నియోజకవర్గం నుంచి 2009, 2018 ఎన్నికల్లో గెలుపొందిన ఆమె అదే స్థానం నుంచి ఈసారి కూడా ఆమె విజయాన్ని సొంతం చేసుకున్నారు. చేవెళ్ల నుంచి గెలుపొందిన కాలె యాదయ్య వరుసగా 2014, 2018, 2023 ఎన్నికల్లో గెలుస్తూ వచ్చి ఈసారి హ్యాట్రిక్ కొట్టారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా ఈ ఎన్నికల్లో గెలుపొందిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి 2009, 2018లో ఎమ్మెల్యేగా గెలిచి ఈసారి ఎన్నికల్లోనూ గెలువడం ద్వారా హ్యాట్రిక్ సాధించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ వరుసగా 2014, 2018 ఎన్నికల్లో గెలుస్తూ వచ్చి ఈసారి ఎన్నికల్లోనూ విజయ ఢంకా మోగించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలిచారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ 2009, 2014, 2018 ఎన్నికల్లో విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

**మూడు చోట్ల కాంగ్రెస్ గెలుపు..**

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపొందారు. 1994, 2004 ఎన్నికల్లో గెలుపొందిన ఈయన ఆతర్వాత 2009, 2014, 2018 ఎన్నికల్లో వరుసగా ఓటమి పాలవుతూ వచ్చారు. షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కె.శంకరయ్య గత పర్యాయం బీఎస్పీ పార్టీ నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఈసారి కాంగ్రెస్ అధిష్టానం శంకరయ్యకు టికెట్ ఇవ్వగా మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డి 2014 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. ఆతర్వాత 2016లో ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2023 ఎన్నికల్లో మొదటి సారిగా ఆయనను ఎమ్మెల్యే పదవి వరించింది.


కాలె యాదయ్య గెలుపుతో చేవెళ్లలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు


కందుకూరు మండలంలోని అన్నోజిగూడలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు


మహేశ్వరం ఎమ్మెల్యేగా సబితారెడ్డి గెలుపొందడంతో బడంగ్‌పేట్ కార్పొరేటర్ అర్జున్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ శ్రేణులు


చేవెళ్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్తీక్‌రెడ్డి


ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డి విజయాన్ని హర్షిస్తూ మన్సూరాబాద్‌లో సంబురాలు


సరూర్‌నగర్‌లో సంబురాలు చేసుకుంటున్న మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విజయంతో పార్టీ శ్రేణుల సంబురాలు


చేవెళ్ల ఎమ్మెల్యేగా కాలె యాదయ్య విజయంతో మోకిల తండాలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు


రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ గెలుపుతో మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లిలో సంబురాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు


రాజేంద్రనగర్ ప్రకాశ్‌గౌడ్ అభిమానుల సంబురాలు


వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కౌంటింగ్ కేంద్రం


రంగారెడ్డి జిల్లా లార్డ్స్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రం


ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా గెలిచిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి తదితరులు